
# పరివర్తన



నందుల ప్రమీలారాణి

అది అందమయిన సాయం సంధ్య. వసంత కాలపు నూతన శోభతో ప్రకృతి మాత మెరిసి పోతోంది. బాల్కనీలోని ఈజీఛైర్‌లో కూర్చొని నీరజ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నది. ఇంతలో. "వదినా మందు త్రాగకుండానే వచ్చేశావే అయ్యో మఫ్లర్ చుట్టుకోకుండా ఈ చల్లని గాలిలో కూర్చున్నావా " అంటూ వచ్చింది లలిత. లలిత మందు తెచ్చి నీరజచేత త్రాగించింది. మఫ్లర్ తెచ్చి ఆమె చెవులమీదుగా కప్పింది "లలితా నీతో కొంచెం నేను మాట్లాడాలి కూర్చుంటావా." అంది నీరజ "ఓ తప్పకుండా వదినా. సరేగాని కొన్నాళ్ళ నుంచి చూస్తున్నాను ఏంటో నీలోనీవే బాధపడుతున్నట్లు నే గ్రహించాను ఏదయినా వుంటే నాతో చెప్పు వదినా" అంది లలిత. లలితా. మీ అన్నయ్యకు ఇంకో అమ్మాయితో వివాహమయ్యుంటే ఎంతో ఆనందంగా వుండేది కదూ. మీరందరూ మాకీ రోగిష్టి వదిన ఎక్కడ దాపరించిందా అని మనసులలో నయినా అనుకోకుండా వుంటారా అంది నీరజ. లలిత నవ్వి నీవెంత పిచ్చిదానివి వదినా అన్నయ్య ఇంకో అమ్మాయినే చేసుకొని వుంటాడనుకో. కొన్నాళ్ళకు ఆ అమ్మాయికి కూడా ఏదయినా జబ్బుచేస్తే ఏంచేస్తాము ఇదంతా మన భ్రమమాత్రమే ఏది ఏ విధంగా జరగాలో ఆ విధంగా జరుగక తప్పదు. మేమెప్పుడు ఏమనుకుంటామో తెలుసా మా వదినకు త్వరలో మంచి ఆరోగ్యం చేకూరాలని కోరుకుంటుంటాం. అన్నా వదినల జీవితాన్ని సుఖంమయంచేయి అని ప్రార్థిస్తాము." అంది లలిత. అక్కడవున్న కుర్చీలో లలితకూర్చుని. వదినా ఏమిటోనీబాధ నాతో చెప్పవా ' అని నీరజ గడ్డం పుచ్చుకొని అడిగింది

లలితా రోగిష్టిదాననైనా మీ వదినని నా మీద ఎంత ఆదరం చూపిస్తారమ్మా నే నెందుకు అన్నీ వుండి కూడా ఈ రోగంతోటి పిల్లాపాపలు లేకుండా. మీ అన్నయ్య కానందాన్ని ఇవ్వలేక నరకయాతన అనుభవిస్తున్నానో తెలుసా ఇదంతా చేసుకొన్న ఖర్మ. అది ఎప్పుడో కాదు ఈ జన్మలోనే నా వూహ తెలిసిన తరువాతనే ఒక పహృదయురాలి మనస్సును హింసించాను. దానికి ప్రతిగా అనుభవిస్తున్నాను అంది నీరజ.

ఏమిటి వదినా అది అని అడిగింది లలిత.

చెపుతాను విను అది ఒక కథ అని కాసేపు వుండి మళ్ళీ చెప్పసాగింది నీరజ "మా అమ్మకు నేను మా రవి అన్నయ్య మేమిద్దరమే పిల్లలం మా తండ్రి చిన్నప్పుడే చనిపోయారు. మా అమ్మ అష్టకష్టాలుపడి. ఎన్నో బాధల కోర్చి మమ్మలను పెంచి పెద్దచేసింది. అన్నయ్య ఇంజనీర్ అయ్యాడు నాకు యస్. యస్. యల్. సి వరకే చదువు అబ్బింది అన్నయ్య ఉద్యోగంలో ప్రవేశించిం తరువాత కొన్నాళ్ళకు అమ్మ అన్నయ్యకువివాహం చేయ సంకల్పించింది. ముందు అన్నయ్య పెళ్ళి అయితే ఆ కట్నంతోటి నా పెళ్ళి చేయవచ్చునని అమ్మ అభిప్రాయము ఆరోజులలో నాకు రమ అనే ముఖ్య స్నేహితురాలుండేది. రమ వాళ్ళు చాలా ధనవంతులు. నేను సగం రోజులు వాళ్ళింట్లోనే అన్నం తిని అక్కడే రమ పక్కలో పడుకొండేదాన్ని. మా ఇద్దరికి చాలా గాఢమయిన స్నేహముండేది అప్పుడు ఆ స్నేహమే బాంధవ్యంగా ఎందుకు మారగూడదు అని నాలో ఒక కోరిక కలిగింది రమను అన్నయ్యకు చేసుకొంటే మా స్నేహం కలకాలం పెనవేసుకోకలదు అనే వుద్దేశంతో రమను చేసుకోమని అమ్మను అన్నయ్యను పట్టుబట్టాను కాని అన్నయ్య వినలేదు అన్నయ్య పట్టుబట్టి బెజవాడలో స్టేషన్‌మాష్టర్‌గారి అమ్మాయి మంజులను చేసుకొన్నాడు. అమ్మ కొంచెం కట్నం తక్కువైతేనేంలే వాడికి నచ్చిన పిల్లను చేసుకొన్నారు అని సరిపెట్టుకొంది కాని లలితా ఆరోజునుంచి నామనసులో ఏదో నాకు తెలియని ద్వేషం బయల్దేరింది. లేత మనస్సు అవటం చేత నాలో ఆ ద్వేషం గట్టిగా నాటుకుపోయింది. మంజుల కాపురానికి వచ్చిం తర్వాత నే నావిడతో అసలు పలికేదాన్నికాదు ఆవిడను తప్పించు తిరిగేదాన్ని. కాని ఆవిడ నాతో ఎంతో కలిసిపోవాలని ప్రయత్నించేది నేను విముఖంగా వుండేదాన్ని. నేనేపాపాన పోతానో కాని లలితా ఆవిడను వదినా అనికూడా పిలిచేదాన్నికాదు. ఎప్పుడైనా అవసరమైతే మంజులా అనే పిలిచేదాన్ని అమ్మ కోప్పడేది చిన్నయినా పెద్దయినా అన్న భార్యను వదినా అని పిలవటం పద్ధతి అని నచ్చచెప్పేది. కాని అహం కమ్మిన నా చెవులకు ఆ మాటలు వినిపించేవికావు క్రమేపీ మా వదినను దెప్పటంనాకు అలవాటయింది. ఎన్నోసార్లు రమను గురించి ఆవిడ

ముందు పొగిడేదాన్ని. రమావాళ్ళయితే మాకెన్నో మర్యాదలు ఎంతో ఘనంగా జరిపించేవారని గొప్పగా మాట్లాడేదాన్ని. అన్నయ్యకు రమను చేసుకుంటే బాగుండేదని ఎన్నోసార్లు వదినముందు అమ్మ ముందు అనేదాన్ని. వదిన దేనికీ జవాబు చెప్పేదికాదు. అమ్మ నన్ను మందలిస్తుండేది. ఏమీ చదువుకోక పోయినా అమ్మకున్న సంస్కారంలో వెయ్యోవంతు కూడా నాకప్పుడులేదు. కాపురానికి వచ్చిన సంవత్సరానికే వదిన గర్భవతిఅయింది. అవి వాళ్ళతోను ఆ ఇంటి ఆడపడుచును అయిన నేను చదువుకొన్నవాళ్లుకూడా ఫామిలీప్లానింగ్ లేకుండా పిల్లలను కనేస్తే ఇక ఇండియా బాగుపడ్డట్టే అన్నాను లలితా. నేనెంత సంస్కారహీనంగా ప్రవర్తించానో ఆ మాటలకు వదిన హృదయం ఎంత విలవిల్లాడిందో తలచుకొంటే ఇప్పుడు నా గుండెను ఎవరో పిండినట్టుంటుంది.

ఇంకో రోజు జరిగిన సంఘటన చెప్తాను విను. అది వింటేనే నెంత కుత్సితురాలినో నీకే తెలుస్తుంది. అప్పటికే వదిన కాపురానికి వచ్చి మూడేళ్ళయింది. అన్నయ్యకు ప్రభాకర్ ఉష అని ఇద్దరు పిల్లలు పుట్టారు. ఆరోజు సెలవు కావటంచేత అన్నయ్య ఇంట్లోనే వున్నాడు. అందరం హాలులో కూర్చొని వున్నాము. అంతకుముందే అమ్మ వదినల మధ్య ఏదో చిన్న ఘర్షణ జరిగి ఏవో చిన్న మాట లను కొన్నారు. ఎంత మంచి వారయినా అత్తా కోడళ్ళ మధ్య ఏవో చిన్న చిన్న కలహాలు రావటం సహజమేగదా. కాని వారిద్దరూ ఉత్తములు కనుక వెంటనే మరచిపోయి మంజూ నా చేయి బెణికింది. కొంచెం ఆముదం వేసి రుద్దమ్మా, అనో మంజూ ఈ కూర తిరగమోతెయ్యమ్మా అనో అమ్మ ఆప్యాయంగా పిలిచేది వదిన వస్తున్నానత్తయ్యా అని నిష్కల్మషంగా పలికేది ఆ అత్తాకోడళ్ళ సన్నిహిత బంధాన్ని అర్థం చేసుకోలేక వదినమీద తప్పు ఎప్పుడు పట్టుదామా అని కాచుక కూర్చున్న నేను అమ్మా. వదిన చూశావా ఇందాక నిన్నెన్ని మాటలందో అందుకే రమను చేసుకోమన్నాను. రమ అయితే అలా చేసేది కాదు రమ మన పిలాంటి మనిషి ఈవిడ కెక్కడిది? దానికి చదువుంటే ఎంత గౌరవమో రమ అందంగాలేదని చేసుకోలేదే ఈవిడ పెద్ద అందగత్తెమిటి? అన్నయ్యా నీవు రమను చేసుకొని ఉంటే ఎంత బాగుండేదిరా. నీవు నా కొడుకు వయినవయితేనా తప్పక రమను ఇచ్చి చేసేదాన్ని అని అమ్మ అన్నయ్యలను వదిన ముందే అడిగాను లలితా నిజంగా నేనాసమయంలో మానవత్వం నశించిన మృగాన్నయ్యాను కదూ? నేనంత క్రూరంగా మాట్లాడినాడా అన్నయ్య వదిన ఏమీ అనలేదు నిజంగా వాళ్ళు దేవతలే లలితా

నీవా నీ ప్రవర్తన మరీ కంటకంగా వుంది. అలాంటి మాటలంటే వదిన మనస్సు ఎంత బాధ పడుతుందో వూహించావా? అంది అమ్మ.

ఓ చెప్పు ఎప్పుడు ఆవిడ బాధపడితే నాకేం అన్నాను ఏం చూసుకొని నా విరగబాటు చెప్పు?

తరువాత అమ్మ వదినను ఏమి అనుకోవద్దు మంజూ అనటం పరవాలేదత్తయ్యా మీ

# ఆసక్తిగొలిపే అద్భుతాలు

## విటమిన్లకోసం కుందేళ్ళ వలస

సోవియట్ యూనియన్ తూర్పుసరిహద్దులో కామెచాట్కా ద్వీపకల్పంలో యిటీవల పెద్దపెద్ద కుందేలుగుంపులు దారులు తెలిసి తరలి పోతున్నట్లు గమనించబడింది కోలోమా నదీ ప్రాంతంలో వందలాది కుందేలు గుంపుల వలసపోవడాన్ని కొందరు వేటగాళ్ళు గమ



నించారు ఈ వలసకు కారణమేమిటని పరిశీలించి చూడగా కుందేళ్ళకు అవసరమైన విటమినులోపమని తేలింది అలోపాన్ని తీర్చుకోవానికాను ఓఖోస్ట్ మహాసముద్రపు వొడ్డునవుండే నాచుకోసం యీకుందేళ్ళు తరలిపోతున్నట్లు తేలింది. సముద్రపు నాచులో అనేక విటమిన్లున్నాయి.

## అతి నిప్పచ్చరం!
## మహానిప్పచ్చరం

సహారాన్ చెరంలోని వాడీహల్ఫా ఎడారి చిలీలోని అటకామా ఎడారి ప్రపంచం లోని పొత్తిగా నిర్జలప్రదేశ ప్రాంతాలని ప్రసిద్ధి కొన్నికొన్ని ఎడారిప్రాంతాల్లో గాలి వరిపాతం కేవలం ఒక్క మిల్లీమీటరు కాగా వాడీహల్ఫా ఎడారిలో ఆ మాత్రం వరం పడటానికి మూడేళ్ళపైగా పడుతుం ది

## ప్రపంచంలో అత్యుష్ణం

ప్రపంచంలో ఎక్కువవేడి అయిన ప్రాంతం ట్రిపోలి 1922 సెప్టెంబరు 13వ తేదీన అక్కడ ఉష్ణోగ్రత 136.4 ఫారన్ హీట్ డిగ్రీలదాకా వెళ్ళింది మామూలు పరిస్థితులో ఆదేశంలోకల్లా అత్యధిక ఉష్ణంగా పరిగణించబడుతోంది.

## అత్యల్ప ఉష్ణం!

అంటార్కిటికాలోని వోస్టాక్ స్టావరంలో అత్యల్ప ఉష్ణం రికార్డుచెయ్యబడింది. అది ఎంతో తెలుసా? — 1 6 94 ఫారన్‌హీట్ డిగ్రీలు


## 'ఫ్రిజిడేర్' గుహ!

ఉజ్బెకిస్తాన్లో ప్యాంజ్‌నది సమీపంలో ఒక విచిత్రమైన గుహవుంది. దాన్ని స్థానిక ప్రజలు ఫ్రిజిడేర్ గుహ అని పిలుస్తుంటారు ఆ గుహకు క్రిందభాగాన ప్రక్కగోడల్లోనూ వున్న రంధ్రాల్లోంచి గంటకు 56 మైళ్ళ వేగంతో గాలులు వీస్తుంటాయి చల్లని ఆ గాలుల్లో తేమ ఉండదు. వాటిమూలంగా గుహలో వేసవి లోనూ శీతాకాలంలోనూకూడా సంవత్సరం 0 డిగ్రీ ఫారన్ హీట్ మాత్రమే ఉంటుంది

స్థానిక ప్రజలు యీ గుహను తమ మాంసాన్ని నిలవచేసుకోటానికి ఐస్‌వాటరు తయారు చేసుకోటానికి ఉపయోగిస్తున్నారు ఆ గుహలోకి శీతలవాయువులు ఎక్కడినుండి వీస్తున్నాయో అన్నది గొప్పవిచిత్రం ఆ గుహ ఏర్పడిన పర్వతాగ్రంపై మంచుకప్పు అయినా లేకపోవడం మరొ విచిత్రం.

## మధునిధి

సోవియట్ యూనియన్లోని ఉఖ్తా సమీపాన తేలికవైన బండల్లో పైబట్టలక్రింద ఒక యిల్లుకూలి ఉండడాన్ని చూసి కొందరు కార్మికులు ఆ గుట్టలోనుంచి



పొగగొట్టాన్ని బైటకు తీసేందుకు ప్రయత్నం చేస్తుంటూ వేలాదిగా తేనెటీగలు గుంపులోంచి బయటకు వచ్చేసరికి అందరికీ ఆశ్చర్యమనిపించింది

ఆ (తేనెపట్టు) మధునిధిలోనుంచి కార్మికులు 80 పౌనుల చిక్కని శ్రేష్ఠమైన తేనెను తీశారు. ఇదయ్యాక హఠాత్తుగా తేనెటీగలన్నీ జాడ ఆనవాళ్ళు లేకుండా ఎక్కడికో అదృశ్యమయ్యాయి.

సమర్పణ రాజేష్

మనసుకు అన్నీ తెలుసు. నాకు బాధలేదు మీరు కూడా నన్ను అర్థం చేసుకోలేకపోయినా. నీరజ మాటలను ఆమోదించినట్లయితే నా మనసు ముక్కలయిపోయేది" అని మా వదిన అనటం నా చెవుల పడ్డాయి.


సున్నిత మనస్కురాలయిన ఆమె నా మాటల తాకిడికి తట్టుకోలేకపోయిందేమో ఆ రోజే దాగా జ్వరం తగిలింది. నాలుగు రోజులయినా జ్వరం దిగలేదు. అమ్మ, అన్నయ్య ముఖాలు చిన్నబుచ్చుకొని తిరుగుతున్నారు. శేఖర్ ఉషల ముఖాలు దీనంగా వున్నాయి. ఒకరోజు అమ్మ బలవంతాన నేను వదినను చూడటానికి అన్నయ్య గదిలోకి వెళ్ళబోయాను. కాని వారి సంభాషణ నన్ను గుమ్మం వద్దనే ఆపివేసింది. అది వదిన గొంతు "ఏమండీ నేనీ జ్వరంతో ఏదయినా అయిపోతే మీరు నీరజ కోరిక ప్రకారం రమను చేసుకొని అందరూ ఆనందంగా వుండండి" అంది. అన్నయ్య "మంజూ" అని గట్టిగా అరిచాడు. "నేను బ్రతికుండగా ఇంకెప్పుడూ అటువంటి మాటలనవద్దు. నా కిష్టమయింది నేను చేసుకొన్నాను. ఎవరో ఏదో అన్నారని మనము బాధపడతామా? మంజులా నీరజ అన్న మాటలు నాకూ కష్టంగానే తోచాయి. కాని దాని నేమయినా అంటే అమ్మ బాధపడుతుంది. అసలే ఇంకెన్నాళ్ళో మన ఇంట్లో వుండదు. చిన్నపిల్ల ఏదో మూర్ఖంగా అన్నదని మనమూ వివేకం కోల్పోతామా. పెద్దవాళ్ళెప్పుడూ చెడ్డవారుకాదు మంజూ" అన్నాడు అన్నయ్య. ఇంక నేను వారి సంభాషణను వినకుండా ఇవతలికి వచ్చేశాను.

అన్నా వదినల మనస్సులను చిత్రహింస చేసిన నాకు విశ్రాంతి లేదు. అందుకే ఈ గుండె రోగినై బాధపడుతున్నాను. ఇక పిల్లలు పుట్టే యోగ్యత లేదని డాక్టర్లు చెప్పారు. కనీసం మీ అన్నయ్యకు నానుంచి దాంపత్య సుఖాన్ని కూడా ఇవ్వలేకపోతున్నాను. నిజంగా నా కిప్పుడు అనిపిస్తుంది అది వదినయందు నాకుండే అసూయ ఏమోనని. కాకుంటే మా వదినకేం కొరత చెప్పు. ఎర్రని శరీర ఛాయతోటి బారెడేసి కళ్ళతోటి నాజూకయిన అంగసౌష్టవంతోటి మెరిసిపోతుండేది. అందుకే అన్నయ్య పట్టుపట్టి చేసుకొన్నాడు. బి. యస్. సీ. పాసయింది. అనేదే కాలేజీ చదువు పూర్తిచేసినా వదినకు రాని పనంటూ లేదు. అమ్మ చేత నా చేత ఒక్కపని చేయించేదికాదు. అమ్మ పూర్ణలేని సమయంలో ఎంతమంది బంధువులు వచ్చిన వారందరికీ తనే స్వయంగా చేసిన విందుభోజనము పెట్టి వారితో ఎంతో ఆదరంగామాట్లాడి అమ్మ లేనికొరత తీర్చేది. నాకన్నా మా వదిన ప్రతి విషయంలో వేయిరెట్లు మెరుగు. ఆమెకున్న ఓరిమిలో నాకెన్నో వంతుకూడా లేదు. నెలకు ఆరువందలు వచ్చే వుద్యోగంతోటి మెరుపు తీగ లాంటి భార్యతోటి ముత్యాల మూటల్లాంటి ఇద్దరు పిల్లలతోటి అన్నయ్య జీవితం వర్ధిల్లిన యిస్తరిలావుంటే ఏ ఆడపిల్ల అయినా చూసి సంతోషిస్తుందే కాని నాలాగా హింసిస్తుందా? నేనెంత ద్వేషించినా వదిన నన్నెప్పుడూ నిరాదరణగా చూడలేదు. వదినను నేనింత ద్వేషించటానికి అసలు నాకు చేసిన అన్యాయమేమీ లేదు. అసలు కష్టం తెచ్చిన ఐదువేలకు తోడు అన్నయ్య మరో మూడువేలువేసి ఎనిమిది వేలు ఇచ్చి డాక్టరయిన మీ అన్నయ్యకిచ్చి పెళ్ళి చేశారు. నేను మీ అన్నయ్య ఎప్పుడు వాళ్ళింటికెళ్ళినా ఎంతో ఆదరంగా చూస్తారు. వదిన ఏవేవో క్రొత్త క్రొత్త పిండివంటలు చేసేది. అన్నయ్య వదిన బజారుకెళ్ళి నాకు మంచిచీర, ఆయనకు ఖరీదయిన సూటు తెచ్చేవారు.

అప్పుడొకసారి మీ అమ్మగారు మీ అక్కయ్య పురిటికి వెళ్ళారు. నాదగ్గర ఎవరూలేరు. నాకప్పుడు అబార్షన్ అయింది. అన్నయ్యకు వైర్ ఇచ్చాము. అమ్మ ఆరోగ్యం బాగా లేనందున అన్నయ్య పిల్లలను అమ్మను తను చూసుకొంటానని వదినను వెంటనే పంపించాడు. వదిన నా దగ్గర నెల రోజులు వుండి నాకెన్నో సపర్యలుచేసి మామూలు మనిషిని చేసింది. తన పిల్లల వయస్సు అప్పుడు ఒకరికి ఐదు ఏళ్ళు ఇంకొకరికి మూడేళ్ళు. ఆ చిన్నారి పిల్లలను భర్తను అనారోగ్యంగా వున్న అత్తగారిని వారి అవస్థలు వారిని పడమని వదలి, నాకోసం నెలరోజులు నిద్రాహారాలు మాని సేవ చేసిన త్యాగమయి మా వదిన. అన్నయ్య ఆ నెల రోజులు ఆయా సహాయంతో వెళ్ళదీసుకొన్నాడు. అప్పుడు కూడా వదినా అని ఆప్యాయంగా పిలవలేకపోయాను. అంతకన్నా అన్నయ్య ఏ రమను చేసుకొన్నా నాకు ఒరిగించేదేముంది? ఏమీలేదు లలితా నాలో పరివర్తన కలగటానికి కారణం మీ ఇంటి వాతావరణమేనమ్మా. మా వదినను అపేక్షించే నాకు వచ్చిన క్రొత్తల్లో ఒక్క పనికూడా చేతనయ్యేదికాదు. దీనికి కారణం అమ్మ ఒక్క పిల్లనని గారాబంగా పెంచటమే.

అప్పుడు అందరము ఒకచోట వున్నాము. అత్తయ్య నన్ను విసుక్కోకుండా "ఏం కోడలు పిల్లా నీకు మావాడు వండిపెట్టాల్సిందేనే" అని సున్నితంగా మందలించేవారు. అది విన్న బావగార్లు తమ భార్యలతో "ఒకరి కిద్దరు అక్కలున్నారుకదా. ఆ పిల్లకు రాకపోతే మేమిప్పుడే కొంచెం నేర్పకూడదు" అనేవారు. దానికి మీ వదినలు "మా చెల్లెలికి ఇప్పుడు అంత అవసరమేముందండీ? అత్తయ్య వున్నారు. మేమిద్దరం అక్కలున్నాము. మరిది ఒక్కడే వున్నప్పుడు దానికి దానంతటే ఏమంత చేసుకోవలసి వస్తుంది. మీ తమ్ముణ్ణినేం కష్టపెట్టదులే." అని సమర్థించేవారు. మీ అక్కయ్యల నోటినుంచిగాని నీ నుంచిగాని వదినలను గురించి ఒక్క ఎగతాళైనవాక్కుకూడా వెలువడటం నేను వినలేదు. మా దగ్గరుంటూ ఎమ్. ఎస్. సీ. చదువుతున్న మీ నాలుగో అన్నయ్య నా కన్నా రెండేళ్ళు పెద్దయినా పరీక్షలరోజులలో నాకు నమస్కరించి పరీక్షలకెళ్ళాడు. "అదేమిటయ్యా" అని నేను అడిగితే "చిన్నప్పటినుంచి అమ్మకు దణ్ణం పెట్టి పరీక్షకెళ్ళటం అలవాటు వదినా. ఇప్పుడు అమ్మ ఇక్కడలేదుకదా. అందుకని ఆమెకు మారుగా మిమ్ము నమస్కరిస్తున్నాను" అనేవాడు. ఆ విధంగా వదిన స్థానం ఎంత పూజనీయమయినదో మీ నుంచి తెలుసుకున్నాను. అనారోగ్యురాలినని మీ అన్నయ్య ఒక్కసారికూడా నన్ను నిరాదరించలేదు. మీ ఇంట్లో అందరూ

(మిగతా 34 వ పేజీలో)



రూపంలో తనని ఆదుకుంటున్నాడు అనుకున్నాడు.

మరేమీ ఆలోచించకుండా పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కి యిచ్చే స్టేట్‌మెంట్‌లో తను డ్రైవ్ చేస్తుండగానే యీ ఘోరం జరిగింది అని చెప్పాడు. దాంతో రామనాథం గుండెదడ ఆగింది.

ఆ కానిస్టేబుల్ చనిపోవటం కారణంగా వెంకటేశ్వర్లుకి జైలుశిక్ష తప్పలేదు. అతనిశిక్ష తగ్గించటానికి రామనాథం ప్రయత్నించలేదు. ఈ విషయం ఆ భాగ్యుడు వెంకటేశ్వర్లు గుర్తించనే లేకపోయాడు.

* * *

రెండేళ్ళు గడిచాయి. వెంకటేశ్వర్లు సత్ప్రవర్తన వలన వెంకటేశ్వర్లుని జైలునుంచి విడుదలచేశారు. పంజరంనుండి బయటపడ్డ పక్షిలా తను యింటి వైపు ఎగిరిపోవాలనుకున్నాడు. అమ్మను చెల్లిని చూడాలని అతని కళ్ళు ఉవ్విళ్ళూరుతున్నాయి. తను యీ నేరం చేయలేదని అమ్మకూ చెల్లికి చెప్పేవరకు తనకు ఆత్మశాంతి లేదనుకున్నాడు. వాళ్ళను చెప్పకుండా తను యిన్నాళ్ళు వాళ్ళకి దూరమయినందుకు క్షమాపణ చెప్పుకోవాలనుకున్నాడు.

తమ పూరి గుడిసె వుండేచోట లేచిన సరికొత్త మేడని చూడగానే గుండెపట్టు ఎక్కువయింది. ప్రక్కింటి రామయ్య సీతమ్మ చెప్పిన విషయం వినగానే రామనాథంమీద ఎగ చెగునాను దలా లేని అతనిసరసరాన్ని చూడటం ప్రారంభించింది తనే పోలీసుకు చిక్కినట్లు అనుకొని తనకోసం బెంగతో అమ్మ చచ్చిపోయిందట. ఈ రామనాథం ఆటతో వైనా విజంచెప్పి అమ్మ ప్రాణం కాపాడలేదు. పేదవ ఒంటరిగా వున్న తన చెల్లిని ఆ సీతమ్మని అల్లరిచేయబోతే కృషపోయి ప్రాణం తీసుకుందట. నా అమ్మని నా చెల్లిని పొట్టను పెట్టుకున్న యీ రామనాథం ఎలా బ్రతుకుతాడు? తనలో అరని కార్చిచ్చుని రగిల్చిన ఆ దుర్మార్గుడు యింకా బ్రతికి వుండటానికి వీలు లేదు. అతని చల్లార్చటానికి వాడు దొరక తప్పదు తన చేతుల్లో.

వెంకటేశ్వర్లు ఆకలితోవున్న బెబ్బులిలా రామనాథం కొత్తగా ట్రాన్స్‌పోర్టు ఆఫీస్ వైపు దూసుకుపోయాడు.

ఎవరో మీకోసం వచ్చారు అని చెప్పిన్న గుమస్తా మాట పూర్తవకుండానే గుమస్తాని త్రోసుకుని కోపంగా వెంకటేశ్వర్లు రామనాథం ముందు నిల్చున్నాడు.

వెంకటేశ్వర్లు అవతారం చూసి ఆగాడ పక్కి డెంట్ జరిగిన దానికి ఎన్నోరెట్లు ఎక్కువగా భయపడిపోయాడు. బలహీనమైన అతని గుండె తెగిపోయేముందు స్ప్రింగ్‌లా జోరుగా కొట్టుకోసాగింది. మాటాడదామన్నా నోరు పెగల్లేదు.

రామనాథం ఏ నేరం చేయకుండానే నీ మర్యాదకోసం నేను జైలుకెళ్ళాను. అందుకు నాకు నువ్వుచేసిన మేలు యిదా? నా అమ్మా చెల్లిని చంపిన నువ్వు యింకా బ్రతుకుతావా? దేవుణ్ణి ప్రార్థించుకో అంటూ వెంకటేశ్వర్లు రామనాథం మెడమట్టా తన చేతులు వేసి నొక్కసాగాడు.

కుప్పలా కూలిపోయిన రామనాథం శవం చూసి విస్సు చంపటం యింత తేలికని చెప్పలేదు." అనుకున్నాడు.

గుమస్తా ఫోన్ అందుకుని వచ్చిన పోలీస్ యిన్‌స్పెక్టర్‌కి తన రెండు చేతులు యిచ్చి నేనే హత్య చేశాను అన్నాడు వెంకటేశ్వర్లు.

* * *

మర్నాడు . లాకప్‌నుంచి విడుదలచేసి వెంకటేశ్వర్లుతో యిన్‌స్పెక్టర్ యిలా అన్నాడు —

'రామనాథం హార్ట్ వీక్‌నెస్ వలన చనిపోయినట్లు డాక్టర్ రిపోర్టు వచ్చింది. వాళ్ళ ఫేమిలీడాక్టర్ కూడా త్రాగుడు తగ్గించకపోతే యిలా చనిపోతావని అతన్ని హెచ్చరించారట చాలాసార్లు. నీ మనసులోక అతన్ని చంపానంటున్నావు నీ కాండక్టు కూడ జైల్ సూపరింటెండెంట్ నుండి తెల్సుకున్నాను. నీవు వెళ్ళిపోవచ్చు. కాస్త విశ్రాంతి తీసుకో'

వెంకటేశ్వర్లు ఆశ్చర్యపోయాడు అనుకోని సంఘటన. నేరం చేయకుండా శిక్ష. చేస్తే శిక్ష లేకపోవటమూ. నేరము - శిక్ష. నేరముంటే శిక్ష లేదు శిక్షవుంటే నేరంలేదు — ఇలా ఆలోచించుకుంటూ ముందుకు నడిచాడు వెంకటేశ్వర్లు.

★

# పరివర్తన

(14 వ పేజీ తరువాయి)

దానా పసుపుకున్నవాడు అందమయినవాడు అయినప్పటికీ ఈ రెండూ లేని నన్ను చూసి ముచ్చటగా పరిహసించలేము. లలితా యిలావున్న ఎంతో రము మీలో వున్న ఉన్నత ఆదర్శాలు ఎన్ని జన్మలెత్తినా నావంటిదానికి రావు. మీ ఔన్నత్యమే నమ్మా నాకు తెలిపించింది. నేను వెళ్ళి మా వదినను క్షమాభిక్ష కోరుకుంటేకాని నా మనస్సుకు శాంతి కలగదు. త్వరలో ఆపని చేస్తాను.' అని ముగించింది నీరజ.

అప్పటికే ఆమె గొంతు దుఃఖపూరితమైంది. లలిత వదినవంక చూసింది. ఆమె కళ్ళనుంచి

మానవ లక్షణం

ఇతరులంతా నీమలు బుద్ధిహీనులవారు
లని తలచి రాలు నస్ఫదాన
పెద్దలమని వ్యవహించి
ఆనందించటం మానవలక్షణం.

— శివప్ చంద్రుడు

నీళ్ళ ధారలు కడుతున్నాయి. లలిత కుర్చీలోనుంచి లేచి నీరజ కన్నీరు తన పైటకొంగుతో తుడిచింది 'వదినను వదినా అంటూ తప్పులు చేస్తారు. కాని అవితెలుసుకొని సరిదిద్దుకోనేవారె ఉత్తములు. పశ్చాత్తాపానికి మించిన పరిహారం మరొకటిలేదు. వదినా నిన్ను క్షమించి నేనెంతేదు కాని కొన్ని మాటలు చెపుతాను. ప్రతి స్త్రీ ముందు కోడలయ్యి తరువాత అత్త ఎట్లా అవుతుందో ఆదేవిధంగా ప్రతి యువతీ ఒక యింటికి ఆడపడుచు ఇంకో ఇంటికి కోడలు అవుతుంది అత్తగారు కూతురుని కోడలిని ఒకేరకంగా చూసుకొంటె కోడలు అత్తను తల్లిక సమానీయంగా చూస్తుంది. ప్రతి ఆడపిల్ల వదినెకు ఒక ప్రత్యేక స్థానాన్నిచ్చి ఆమెను మిత్రంగా చూస్తే ఆ వదిన ఆడపిల్లను తన తోబుట్టువులాగా చూసి ఆదరిస్తుంది. అంతేకాని ఒకళ్ళ మనస్సును ఒకరు కష్టపెడితే వాళ్ళకూ ఆవిని చేయటానికి ఎంతో కాలంపట్టదు. ఒకరినొకళ్ళు విమర్శించే ముందు తమ యోగ్యతలు ఎంతమాత్రమో తెలుసుకొని మరీవిమర్శించాల అన్నిటిలోను నైతుడైనవాడు అసలు ఒకరిని విమర్శించడు. వారెవ్వరైనా అన్నీ వున్న విస్తరి అణిగి మణిగి వుంటుందని వారు విషయంలోనే వుంటారు. ఆడపిల్ల ఎప్పుడెప్పుడు వస్తుందా అని వదిన ఎదురుచూడాలి. వదిన దగ్గరికి వెళ్ళి పదిరోజులుండివస్తే బాగుండునని ఆడపిల్ల అనుకోవాలి. ఒకరిని ఒకరు సూటిపోటి మాటలతో బాధించుకుంటే ఇక దీనికి అంతేముంది. అత్తాకోడళ్ళే కాదు వదినా మరదళ్ళే కాదు వారిలో ఒకరి పద్ధతి ఇంకొకరికి నచ్చినట్లు వుండాలేకాని దుర్భాషలాడుకునేటందుకు ఒకరి నాం త్వరు ఇంకొకరికి మర్యాదనుతను వీని నెటుండాలేకాని ఆవిరిలు వెతుక్కుంటున్నట్లుండరాదు. వదినా అనవసరపు సలహాలు నాకు ఆ కారణపు ఎప్పుడు చిరాకరించినయుండాలికాని దాన్ని పోనిచ్చుకోనాదు వదినా మాకివన్నీ అమ్మ ఉపాసంతో రంగరించి పోసిన సువర్ణపు రేకలు ఒకరి మనస్సు నొప్పించకుండా ఇంకొకరు మెలిగితే ఆ ఇంట ఎల్లవేళల నవ్వులపూవులు రాలుతుంటాయి. వదినా నీవు రేపే మా అన్నయ్య గారింటికి వెళ్ళి మీ వదినను వదినా నన్ను క్షమించు అని ఆ సౌజన్య మూర్తిని అర్థించి. ఆమె చల్లని ఆశీస్సులు పొందినా నీకు వచ్చిం తరువాతనే నేను ఢిల్లీ కి వెళతాను. ఆమాటే ఆమెనకు వ్రాస్తాను. నీవు వచ్చేదాకా అన్నయ్యతో పాటు చూసుకొంటాను. అప్పుడే నీమనసు కుదుటపడుతుంది. త్వరలో నీకు ఆరోగ్యము చిక్కుతుంది అంది లలిత. తప్పక రేపే వెడతా నమ్మా అంది నీరజ.

★